Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
20-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 38

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

### తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు

### ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి

### అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు.

మిగతా 2లో



## బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు


### క్రమపద్దతిలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

### సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

### హరీష్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో మాట్లాడుతూ..అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు.

మిగతా 2లో



## బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

### తీరంవైపు దూసుకుని వస్తున్న తుఫాన్

### తమిళనాడు, కోస్తాలకు భారీ వర్షసూచన

**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది.

# పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

## పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు

### తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు

### ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు

### తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది.

మిగతా 2లో

# కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్





## 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు

## ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది.

మిగతా 2లో

## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

### ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం

### సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ

### విపక్షాల తీరుపై మండిపడ్డ





## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

### అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి

### అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

# అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

### మొత్తం 31 వేల కోట్లతో నిర్మాణ పనులు

### ప్రపంచ బ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు

### జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు

### గ్రామకంఠ భూముల సర్వేకు ఫీజుల మినహాయింపు

### జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

### ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 'అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు.

మిగతా 2లో






# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ



నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు.'హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చేప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుందని శ్రీధర్‌బాబు అన్నారు.

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై
# సిట్ విచారణ

ఓఆర్‌ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్‌ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్‌ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్‌ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్‌ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్‌ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్‌ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్‌ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్‌ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్‌ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్‌ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్‌ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్‌ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

## బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు ంత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. ఃూతావరణ మార్పుల ప్రభావం రాష్ట్రంలో తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది.

# కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్‌ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷–లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా–ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్సులో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి.

## బిఆర్ఎస్ అప్పలకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు. ఈ క్రమంలో శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును భారాస ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. 'ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మా ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్–2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించాం. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దాం. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేం కలగజేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైంది' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. హరీశ్‌రావు భారాసకు డిప్యూటీ లీడరా ఎమ్మెల్యేనా?ఏ హోదాతో మాట్లాడుతున్నారు? ఆయనకు ప్రశ్నించే హక్కు లేదు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం.. తెలంగాణ ప్రజలను అవమానపరచడమే. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారు. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. భారాస నేతలకు కనికరం లేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 70 శాతం పూర్తిచేశాం. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్‌రావు ఒక్కసారీ సొరంగం వద్దకు రాలేదు.

## అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ–డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.. 45 ఇంజనీరింగ్ పనులు 33,137 కోట్లతో పూర్తి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.. గ్రామకంఠ భూముల సర్వే, రికార్డింగ్ లో 48,899 సబ్ డివిజన్ చేయడానికి అర్జీలు వచ్చాయి.. వాటికి ఫీజు రాయితీ ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నా యన.. వరదల్లో ముంపుకు గురైనవారి రుణాలపై యూజర్ ఛార్జీలు ఎత్తివేయడానికి, రుణాలు రీషెడ్యూల్ చేయడానికి మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. మార్క్ ఫెడ్ కు 1000 కోట్ల అదనపు రుణాన్ని పొందేందుకు ఆమోదం లభించింది.

## తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు : శ్రీనివాస్‌గౌడ్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు. తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్ధిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.



## భూ భారతి చట్టం ప్రకటనపై
# బీఆర్ఎస్ నోటీసులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

## ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

## పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని కరిచిన పాము

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరపున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మరోమారు హైడ్రా దూకుడు
### అల్కాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షట్టర్ల కూల్చివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమీషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు. అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమీషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి
### మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.



## నీ పాట తెలంగాణ బలగాన్నీ మళ్లీ చాటింది : కేటీఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి.

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు
### అసెంబ్లీ ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతల ధర్నా
### తమకు దేవుడికన్నా ఎక్కువేనన్న పిసిసి చీఫ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్ధరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది.. అంబేద్కర్ పేరు కంటే.. దేవుడి పేరు స్మరించినా స్వర్గానికి వెళ్లేవారు అంటూ రాజ్యసభలో అమిత్ చేసిన వ్యాఖ్యలు గత రెండు రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను నిండు సభలో అమిత్ షా అవమానించారని.. ఆయన వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగాయి. గురువారం కూడా పార్లమెంట్ భవనం ముందు కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల ఎంపీల పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకుని జై భీం.. జై జై భీం నినాదాలతో ఎంపీలు హోరెత్తించారు.

## ఎడిటోరియల్



# ఇలాంటి సినిమాలు మానసిక ఆరోగ్యానికి హానికరం!

ఎంటర్‌టెయిన్‌మెంట్ మీడియం లో ప్రధానమైనది సినిమా. వీటి ప్రభావం సమాజంపై ఎక్కువగా పడుతుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే సినిమాలు వచ్చేవి. కానీ ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ సినిమాలు ఏడాదికి ఎన్నివస్తున్నాయి. ఇప్పుడు సినిమాల్లో కథలు ఎలా ఉంటున్నాయి? ఆ మధ్య వచ్చిన బిజినెస్ మ్యాన్ అనే సినిమాలో హీరో మాఫియాను ఓ వ్యాపారంలా మార్చి దేశ రాజకీయాలనే మార్చాలని చూస్తాడు. ఇందుకు గూండాయిజాన్ని వైట్ కాలర్ జాబ్‌లా కలరింగ్ ఇస్తాడు. ఇక సలార్ అనే సినిమాలో హీరో ముద్ర ఉన్న లారీలను ఆపేందుకు కస్టమ్స్ ఆఫీసర్లు, పోలీసులు వణికిపోతారు. కేజీఎఫ్‌లో హీరో కేంద్రప్రభుత్వాన్నే గడగడలాడిస్తాడు. నేరం చేయడం లోనూ స్టైల్ ఉంటుందని యువతలో క్రేజ్ నింపుతాడు. పుష్ప సినిమాల్లో ఎర్రచందనం ఎలా స్మగ్లింగ్ చేయాలో కొత్త వాళ్లకు క్లాసులు చెప్పినట్టుగానే ఉంటుంది. కొత్తగా వస్తున్న డ్రింకర్ సాయి అనే సినిమా ట్యాగ్ లైన్.. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్. ఇందులో బూతులు మాట్లాడటం.. ఎప్పుడూ తాగుతూ ఉండటం.. అమ్మాయిల వెంటపడటమే యువకుల లక్షణం అన్నట్టుగా చూపించారు. అంతి మంగా అన్ని సినిమాల్లోనూ కష్టపడకుండానే డబ్బు గుట్టలుగా వచ్చి మీద పడిపోవాలి..

హీరో అనుకున్న అమ్మాయి అతడికి దక్కాలి. అందుకు ఏం చేయడానికైనా వెనుకాడొద్దు అన్న ఒకే ఒక సిద్ధాంతం కనిపిస్తుంది. మరి ఇలాంటి సినిమాల వల్ల సమాజానికి ఏం ఉపయోగం..? సినిమా లతో సమాజంలో పాజివిటివీని పెంచకపోయినా ఫర్వాలేదు కానీ, నెగిటివిటీని పెంచుతుం డటమే ప్రస్తుతం వచ్చిన సమస్య.పన్నులు పెంచితే తప్పేమి..?సినిమా అంటే వ్యాపారం అవును.. అది ఎవరూ కాదనలేని సత్యం. సినిమాలు తీసేందుకు కోట్లలో ఖర్చు అవుతుంది. దానిని రాబట్టుకు నేందుకు ఎన్నోరకాల మ్యాజిక్కులు చేయాల్సి ఉంటుంది. అందు కని నరుక్కోవడాలు.. చంపుకోవ డాలతో హింసను మాత్రమే హైలైట్ చేయడం వల్ల సమాజానికి జరుగుతున్న నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? కొంతమంది సినిమా పెద్దలు, ముఖ్యంగా మూవీ ఫిలాసఫర్ రామ్ గోపాల్ వర్మ అనేక మాధ్యమాల్లో మాట్లాడుతూ 'సినిమా నచ్చితే చూడండి.. లేకపోతే మానేయండి. అంతేకానీ, ఇలా తీయవద్దు.. అలా తీయవద్దు. అని చెప్పే అధికారం ఎవరికీ లేదు. సినిమా అనేది నిర్మాత, దర్శకుడు తయారుచేసిన ప్రొడక్టు. దాని ధర నిర్ణయించే అధికారం వారికే ఉంటుంది తప్ప మరెవరికీ ఉండదు. అందుకే సినిమా టికెట్ ధర రూ.10వేలు పెట్టినా నష్టం లేదు. ఇష్టమున్న వాళ్లే చూస్తారు.' అని కూడా సెలవిచ్చారు. నిజమే ఆ ఆర్గ్యుమెంట్‌లో వాస్తవం ఉన్నది. మరి సమాజానికి నష్టం కలిగిస్తున్న అనేక వస్తువులపై ప్రభుత్వాలు భారీగా పన్నులు విధి స్తాయి. మరి వయలెన్స్ కంటెంట్ ఉన్న సినిమాలకు ఎందుకు రెండింతలు, మూడింతల పన్ను విధించవద్దు అప్పుడు ఆ పన్ను కట్టేందుకు సిద్ధమైనవాళ్లే వయలెన్స్ సినిమాలు తీస్తారు.చెడు విషయంలోనూ మానవీయ కోణమేనా?నిజానికి ప్రభుత్వాలు.. సినిమాలను కేవలం వందల కోట్లతో నిర్మించారు అన్న కోణంలోనో.. లేక ఆ పరిశ్రమలో వేలమంది పనిచేస్తున్నారు అన్న మానవీయ కోణంలోనో చూస్తుంటాయి. కానీ, సిగరెట్లు, మద్యం మనుషుల ప్రాణాలు తీస్తాయి కదా.. వాటిపై ఎక్కువగా

భారీగా పన్నులు వేసినట్టే వయలెన్స్ సినిమాలకు కూడా దాన్ని వర్తింపజేయాలి. సినిమాలో ఉన్న స్టాండర్డ్స్ ఆధారంగా సెన్సార్ బోర్డు వాళ్లు సర్టిఫికెట్ ఇచ్చినట్టుగానే ప్రభుత్వం కూడా వయలెన్స్ ఆధారంగా పన్ను శ్లాబులు అమలు చేయాలి. అలా చేయడం వల్ల సినీ పరిశ్రమ మూసివేయాల్సి వస్తుందని వాదనలు వస్తే.. సిగరెట్, మద్యం తయారీ పరిశ్రమలపై సైతం ఆంక్షలు తొలగించాలి. ఎందుకంటే ఆ పరిశ్రమల్లోనూ వేల మంది కార్మి కులు పనిచేస్తుంటారని మరిచిపోవద్దు. సినిమాల ప్రభావంతో నేరాలు పెరగడం.. గ్యాంగ్‌స్టర్ అనిపించుకునేందుకు యువకులు బహిరంగంగా హత్యలు చేయడం.. మారణాయుధాలతో వీడియోలు పోస్టు చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.నేరాన్ని ప్రోత్సహించినా.. నేరమే!భారత రాజ్యాంగం ప్రకారం, నేరం చేయడమే కాదు.. నేరాన్ని ప్రోత్సహించినా నేరంగానే పరిగణిస్తారు. ఆ కోణంలో చూస్తే సినిమాల్లో నేరాలు చేయడాన్ని హీరోయిజంగా చూపించడం ముమ్మా టికీ తప్పే. అలాంటి సినిమాలపై నిషేధం విధించడం చట్టపరిధిలో లేకపోతే.. కనీసం అధిక పన్నులు విధించడం ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయవచ్చు. సిగరెట్, మద్యం ధరలు భారీగా పెంచడం వల్ల కనీసం కొంతమందైనా వాటికి దూరంగా ఉంటారు. అలాగే పన్ను భయంతో సినిమాల్లో కనీసం హింస కంటెంట్ తగ్గించే అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో పాజిటివిటీ పెంచే సినిమాలకు అనేక రిబేట్లు ఇవ్వాలి. దీనివల్ల నిర్మాతల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉన్నది.సినిమాల్లో నెగిటివిటీని తగ్గించాల్సిందే!నిజానికి ఎన్నో సినిమాలు ఫీల్ గుడ్ ఆంబియెన్స్‌తో ఉంటాయి. వాటిని చూసి సినిమా థియేటర్ నుండి బయటికి వచ్చినా మనస్సు ఆహ్లాదంగా ఉంటుంది. అయితే, మానసిక పరిశోధనల ప్రకారం మానవులు తాము చేయలేని అతీంద్రియ చర్యలను సినిమాల్లో చూసి మానసికంగా సంతోషపడతాడు. అందుకే ఫాంటసీ, సాధ్యం కాని ÷టింగ్ సీక్వెన్స్‌లకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది.



# కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్తలతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్యకర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్ధతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమనుకుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగా ణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.!

పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు-సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్షణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల- వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపోయారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది.


పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు -సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయించటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు-జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు.

రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్దాంతరీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యాలయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు. అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్శిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీయాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' పక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపోటముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది! సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతాయి. రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు

రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమ వుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసుకుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప÷-టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ

రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో అలసత్వం వహిస్తే- డిజిటల్ ఇండియాకు అది శరాఘాతమవుతుంది! ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్

మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.



# సీట్‌బెల్ట్‌తో కిడ్నీలకూ రక్షణ!

కారు డ్రైవిం చేసే సమయంలో సీట్‌బెల్ట్ పెట్టుకోవడంతో కేవలం యాక్సిడెంట్స్‌లో ప్రాణరక్షణ మాత్రమేగాక... కిడ్నీలకూ మంచి రక్షణ కలుగుతుందంటున్నారు అధ్యయన వేత్తలు. సీట్ బెల్ట్స్ కట్టుకున్నప్పుడు యాక్సిడెంట్ జరిగిన మరుక్షణం ఎయిర్‌బ్యాగ్ తెరచుకొని, వాహనంలోని వ్యక్తుల ప్రాణాలు కాపాడుతుందన్న విషయం తెలిసిందే. సీట్ బెల్ట్ పెట్టుకోవడమన్న అంశం కారణంగా వాహనంలోని ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకుని, ప్రయాణికుల తలనూ, ఛాతీనీ అన్నివైపుల నుంచి ఆవరించడం వల్ల యాక్సిడెంట్ తాలూకు దెబ్బలను ప్రయాణికులకు తగలకుండా చూస్తాయి. అయితే ఇది మాత్రమే కాకుండా ఈ ఎయిర్‌బ్యాగ్ అనేది డ్రైవింగ్ చేసే వ్యక్తి మూత్రపిండాలనూ కాపాడుతుందని అమెరికన్ యూరాలజీ అసోసియేషన్‌కు చెందిన కొందరు అధ్యయన వేత్తలు చెబుతున్నారు. దాదాపు మూడు లక్షల మందిపై నిర్వహించిన ఓ అధ్యయనంలో ఈ విషయం తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా యాక్సిడెంట్ తర్వాత ఎయిర్‌బ్యాగ్ విచ్చుకోవడం వల్ల 2,580 మంది కిడ్నీలకు రక్షణ లభించిందంటూ వారు వివరించారు.

# లక్ష డబ్బులు- వెయ్యి గొంతులు సభను విజయవంతం చేయాలి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పర్యవేక్షణలో జనవరి 27 న జరిగే లక్ష డప్పులు - వెయ్యి గొంతులు సభ విజయవంతం కోసం కళాకారుల కవాతును విజయవంతం చేయు దిశగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు మాదిగ కళా నాయకుల కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ గంట బిక్షపతి అన్నారు.గురువారంనూతనకల్ మండల కేంద్రంలో మాదిగ కళాకారుల మండల కమిటీని సమావేశం ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షులుగా ఇరుగు వెంకన్న ఉపాధ్యక్షులు వినిత్ ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకన్న సహాయ కార్యదర్శి గంట నరేష్ కోశాధికారి బత్తుల లక్ష్మణ్ సభ్యులు ఇరుగు రమేష్ కొంగలి బిక్షం మరికంటి కార్తీక్ ఎన్నికయ్యారు.ఈనాటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సభ్యులు నకెరకంటి మదుసుధన్,కాటపెల్లి దేవకుమార్,ఆకారపు ఉపేందర్,చిరంజీవి పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర అమలు చేయాలి

మన్యశ్రీ మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్ నగరంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతుకీ పిలుపునిచ్చారు

తెలంగాణ రాష్ట్ర MRPS మండల కమిటీ నియామకంలి



**కోదాడ డిసెంబర్ 19 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మహా జననేత జాతీయ %వీ=ూా% జాతీయ అధ్యక్షులు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం కళా నాయకుల రాష్ట్ర ఇంచార్జ్ ప్రజా యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న గారి అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం లో కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఉప్పుల నాగార్జున గారు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ??? ఉప్పల నాగార్జున గారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర అమలు చేయాలని మన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు హైదరాబాద్ నగరంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతుకీ పిలుపునిచ్చారు కవాతులో ఎమ్మార్పీఎస్ కళానాయకులందరూ కలసి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్న తదనంతరం మండల కమిటీని నియమించడం జరిగినది.

1...మండల అధ్యక్షులుగా పోడపంగి హరిబాబు
2... ఉపాధ్యక్షులుగా ఈరి విరన్న
3... కార్యదర్శిగా గురిజాల క్రాంతి
4.. సహాయ కార్యదర్శి ఉప్పుల వెంకన్న
5.. కోశాధికారి కంకణాల అంజిబాబు
6.. కమిటీ సభ్యులుగా లంజపెల్లి కృష్ణ
బొడ్డు వెంకటేశ్వర్లు
పొడపంగి ఈదయ్య
ఈరి భరత్
7..మహిళా మండలి కన్వీనర్ శ్రీ గంట నాగలక్ష్మి
గౌరవ అధ్యక్షులు పొడపంగి దేవయ్య
గౌరవ సలహాదారుడు మారుపంగు రామాంజి

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము పున్నమ్మ అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో జాయిన్ అవ్వడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన పెద్దలు యువకులు కలిసి వైద్య ఖర్చుల కోసం 6100 రూ"ఆర్థిక సహాయం రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము మల్లయ్య,ఇరుగు చిన శ్రీను,కొమ్ము సురేందర్, కొమ్ము వెంకటేష్, నాయకపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి తరలకుండ మునుగోడులో మాలమహానాడు నాయకులు అరెస్టు

అక్రమ అరెస్టు లను ఖండించిన మాలమహానాడు నేతలు




మునుగోడు క్రైమ్ మిర్రర్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు రాష్ట్ర కమిటీ గురువారం రోజు అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇవ్వడంతో అసెంబ్లీకి తరలివెళ్లకుండా మునుగోడు మాలమహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ తరలించారు.మాలలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ మానుకోవాలన్నారు.అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాలలను ముందస్తు అరెస్టులు చేయడాని తీవ్రంగా ఖండించారు..అరెస్టు అయిన వారిలో ముచ్చపోతుల నరసింహ,ముచ్చపోతుల శ్రీనివాస్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, జంగిలి నాగరాజు,బొల్లు సైదులు,నీరుడు రాజా రాములు,బొల్లు శ్రీను,బొల్లు రామలింగయ్య ఉన్నారు.

## 6 వ రాష్ట టి ఎస్ యు టి ఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసిన

మండల విద్యాధికారి మల్లికార్జునరావు




భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి లో గురువారం మధ్యాహ్నం రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్ ను మండల విద్యాధికారి శ్రీ మల్లికార్జున రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 28,29, 30 తేదీలలో నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరగనున్న రాష్ట్ర 6వ మహాసభలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, టి ఎస్ యు టి ఎఫ్ నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి కస్ప రాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకటయ్య, కొండమీది కృష్ణవేణి నాయకులు దీవంత, సంపత్, లక్ష్మణ్, శంకరయ్య, తదితర పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ' దగా ' ఖానలు సీజ్..!

అనుమతి లేకుండా..అడ్డగోలు వైద్యం...!

ఆకస్మిత తనిఖీల్లో బయటపడ్డ ఆర్ఎంపీల బాగోతం...!

వివరాలు వెల్లడించిన నవాబ్ పేట్ మండల వైద్యాధికారి రోహిత్...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు క్లినిక్‌లను సీజ్ చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చోటుచేసుకుంది.మండల వైద్యాధికారి రోహిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం పలు క్లినిక్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలన చేశామన్నారు.ఈ తనిఖీల్లో నవాబుపేట మండల కేంద్రంలోని నకిలీ రుక్మిణి క్లినిక్ ను నిర్వహిస్తున్న లక్ష్మణ్,పులు మామిడి గ్రామం నకిలీ పేరు క్లినిక్ నిర్వహిస్తున్న కుమార్ లు నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు నిర్వహిస్తుండడంతో సీజ్ చేసి ఈ క్లినిక్ ల వివరాలను జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామన్నారు.ఆర్ఎంపీ వైద్యులు రోగులకు కేవలం ఫస్ట్ఎయిడ్(ప్రాథమిక చికిత్స) చేసి పెద్ద ఆసుపత్రులకు పంపాలన్నారు.వైద్య నిబంధనలను అతిక్రమించి స్థాయికి మించి వైద్యం చేస్తున్నారాదని చెప్పారు.క్లినిక్‌లపై కేవలం ఫస్ట్ఎయిడ్ సెంటర్ అని మాత్రమే బోర్డులు రాయించాలని, అనుమతులు లేకుండా ఎలాంటి బోర్డులు ఏర్పాటు చేయరాదని సూచించారు. సీజ్ చేసిన క్లినిక్‌ల వివరాలను జిల్లా అధికారులకు పంపిస్తున్నామని,వారిపై పై స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని డాక్టర్ రోహిత్ తెలిపారు.



## జగద్గిరిగుట్ట రింగ్ బస్తీలో ఓ కిరాణా షాప్ పై బాలానగర్ ఎస్ఓటి పోలీసుల తనిఖీ...

కిరాణా షాప్ లో అక్రమంగా నిల్వచేసిన 14.5 కేజీల గంజాయి చాక్లెట్ల స్వాధీనం...

**బాలానగర్, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్):** జగద్గిరిగుట్ట పరిధిలో గల రింగ్ బస్తీలో ఓ కిరణ షాప్ పై బాలానగర్ ఎస్ఓటి పోలీసులు పక్కా సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 14.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం బాలానగర్ లోని ఎసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి హనుమంతరావు వివరాలను వెల్లడించారు. విహార్ కు చెందిన సునీల్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రింగ్ బస్తీలో ఓ కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనోపాధి గడుపుతున్నారు. అధికంగా సంపాదించాలని దురుద్దేశంతో కిరాణా షాప్ లో అక్రమంగా గంజాయిని అమ్ముతున్నట్టు తెలుసుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు పక్క సమాచారంతో కిరాణా షాప్ పై దాడి చేసి దాదాపు14.5 కేజీల గంజాయిని, (2400) చాక్లెట్లను సీజ్ చేశారు.వలస కూలీలకు ఒక్కో గంజాయి చాక్లెట్ ను 40 రూపాయలకు అమ్ముతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ సీజ్ చేసిన గంజాయి చాక్లెట్ల విలువ సుమారు 46000 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని రిమాండ్ తరలించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన బాన్సువాడ సబ్ కలెక్టర్



**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఏలాంటి తప్పులు లేకుండా అర్హులైన గ్రామ ప్రజల వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేయాలని,ఇళ్ల వివరాల సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు.అనంతరం చిన్న కోడప్గల్ గ్రామ శివారులో నూతన పెట్రోల్ బంకు కు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో కమలాకర్,ఆర్ ఐ సితల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

నాంపల్లి మాలమహానాడు మండల నాయకుల ముందస్తు అరెస్ట్




**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా రాష్ట్ర కమిటీ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు బయలు దేరుటకు సిద్ధంగా ఉన్న నాంపల్లి మాల మహానాడు మండల కమిటీని గురు వారం రోజు ఉదయం 5.00 గంటల సమయంలో నాంపల్లి మాల మహానాడు ముఖ్య నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ ఆరెస్ట్ తో ఎస్సీ వర్గీకరణ పోరాట ఉద్యమాన్ని ఏమాత్రం ఆపలేరని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాల మహానాడు నాయకులు, పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో నాంపల్లి మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన, వెంకటయ్య, ఉపాధ్యక్షులు సల్వాది దేవయ్య, ఈద శేఖర్, గిరి స్వామి, కోరే జయరాం, కోరే శ్రీనివాసులు, గెంటేల వెంకటయ్య, పెరుమల్ల వెంకటయ్య తదితర ముఖ్య నాయకులను అరెస్టు చేశారు.

# సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్ ):** జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు సమావేశమయ్యారు. ముందుగా గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా భారత జాతికి క్షమాపణ చెప్పాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ పేరు జపించడం ఫ్యాషన్ అయ్యిపోయింది అని అమిత్ షా అనడం చూస్తే అతనికి కొంత పిచ్చెక్కి మాట్లాడుతున్నట్లు వుందని మాలమహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య అన్నారు..డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నువ్వు ఈరోజు సీట్లో కూర్చున్నది మర్చిపోయావా అని ప్రశ్నించారు.అంబేద్కర్ లేకుంటే ఈరోజు మీరు ఎక్కడ వుండే వారో ఒక సారి మన్నన చేసుకోవాలని,భారత జాతికి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మణుగూరు సింగరేణిలో ప్రమాదం ఒకరి మృతి



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్ ):** మణుగూరు ఓసీ-2 ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. గనిలో 100 టన్ డంపర్ పల్టీ కొట్టడంతో ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ అక్కడికక్కడే మరణించాడు. 100 టన్ డంపర్ బయటికి ప్రమాదం జరుగుతున్నట్టు ముందే గ్రహించి దూకే క్రమంలో మృతి చెందినట్లు అధికారులు భావిస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతానికి చెందిన వారని తెలిసింది. ఏడాదిన్నరగా మణుగూరుకు నిత్యం ప్రయాణం చేస్తూ విధులు నిర్వహిస్తున్నాడు. కొత్తగూడెం జేకే ఓసీ నుండి డిప్యూటేషన్ పై మణుగూరులో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నిరవధిక సమ్మెలో నేను సహితమంటు తల్లితోపాటు చిన్నారి




నల్లగొండ క్రైమ్ మిర్రర్ : తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె ఉధృతంగా కొనసాగిస్తున్నారు.గురువారం రోజు చిన్నారి అమ్మకితోడుగా సమ్మెలో కూర్చొని సిఎం గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని వున్న ప్లకార్డులు చేత పట్టి మద్దతు పలికింది చిన్నారి.తమ న్యాయమైన డిమాండ్ లను అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.పలు ఉద్యోగసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎ.వర్షిణి...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** అభినందించిన ప్రిన్సిపాల్ సుంకరిరవిరాష్ట్ర సైన్స్ ఫోరమ్ జగిత్యాల లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్సు పోటీలలలో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎ.వర్షిణి. ఈనెల 28న హైదరాబాద్ లో నిర్వహించే పోటీలలో వర్షిణి పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.



# అమిత్ షా ను మంత్రి పదవీ నుండి తొలగించాలి

### అంబేద్కర్ ను హేళన చేసిన అమిత్ షా క్షమాపనలు చెప్పాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్):** అమిత్ షా ను మంత్రి పదవీ నుండి తొలగించాలని అంబేద్కర్ ను హేళన చేసిన అమిత్ షా క్షమాపనలు చెప్పాలని బాహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీసు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పుణ్యమా అని నేడు కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా తన స్థాయి మరచి,దిగజారుడుతనంతో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ ను హేళన చేస్తూ మాట్లాడిన మాటలు తక్షణమే ఉపసంహరించుకోవాలి,నేడు ప్రజాస్వామ్య విధానాలను అవహేళన చేస్తూ పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం త్వరలోనే ప్రజాస్వామ్యం స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టాడానికి ప్రయత్నాలు చేస్తోంది అదే జరిగితే 93 శాతం ప్రజలు గతంలో మాదిరిగా మళ్ళీ బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మొత్తానికి బీజేపీ ముసుగు తొలగిందని రాజ్యాంగ వజ్రోత్సవాల వేళ రాజ్యాంగ నిర్మాతనే అవమానించారు ఆయన వ్యాఖ్యలు బీజేపీ కులవాదానికి, బహుజన వ్యతిరేక భావజాలానికి నిదర్శనమని విమర్శించారు. 240 లోక్ సభ సీట్లు వస్తానే ఇలా ప్రవర్తిస్తున్నారు అదే 400 సీట్లు వస్తే అంబేద్కర్ స్మృతులను పూర్తిగా చేరిపివేస్తూ చరిత్రను తిరగరాసే వాళ్లేమో అని ఎద్దేవా చేశారు.పాపాలు చేసేవారు పుణ్యం కోసం ఆలోచిస్తారని దేశం,ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ గురించి ఆలోచించే వాళ్ళు అంబేద్కర్ నామాన్నే జపిస్తారని పేర్కొన్నారు.మనువాదులకు అంబేద్కర్ నచ్చరని అమిత్ షా వ్యాఖ్యలు దాన్ని మరోసారి నిరూపించయని పేర్కొన్నారు.బిజెపి వెంటనే స్పందించి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, జగదీష్, రాయరాకుల నర్సింగరావు, పగవాల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టు




**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణను నిలిపి వేయాలని మాలమహానాడు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా గురువారం ఉదయం 6 గంటలకు వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ ను పరిగి నియోజకవర్గ మాలమహానాడు సలహాదారులు బి.నర్సింలు కులకచర్ల మండల మాలమహానాడు అధ్యక్షులు విజయ్ ను హౌస్ అరెస్ట్ చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్ తరలిచిడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రలలో గ్రామాలల్లో మాలమహానాడు నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్ట్ లు చేయడం ఏంత వరకు సమాజసమని అధ్యక్షులు బి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వన్ని నిలదీయడం జరిగింది.వర్గీకరణ రాజ్యాంగ బద్దంగా జరుగకుండా బీజేపీ ప్రభుత్వం అన్న దమ్ముల వాలే గ్రామాలల్లో కలిసిమెలిసి ఉన్న మాల మాదిగల మధ్య సిచ్చు పెట్టి ఏబిసిడి వర్గీకరణ పేరుతో రాజ్యాధికారానికి దూరం చేయడమే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ తెలిపారు.

## 2024 ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

**ఎస్ టి ఓ కి వినతి పత్రం అందజేసిన టి ఎస్ యు టి ఎఫ్ మండల కమిటీ**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** డి ఎస్ సి 2024 ద్వారా ఎంపికై నాంపల్లి మండలంలో నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల యొక్క వేతనాలను సకాలంలో చెల్లించాలని స్థానిక నాంపల్లి ఎస్ టి ఓ కి టి ఎస్ యు టి ఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్ప రాజు వెంకన్న తది తరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### డా.. బి. ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి

### మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ప్రపంచ మేధావి జ్ఞాని:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హోంమంత్రి అమిత్షా పార్లమెంటులో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను క్షమాపణలు చెప్పాలని ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి డా.అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు.ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పేట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.

# ఘణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రారంభించిన కమిటీ సభ్యులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఘణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అందే విధంగా ఘనపూర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వేను నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఇంద్రమ్మ ఇంటింటికి సర్వే ను పకడ్బందీగా నిర్వహించారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు బీసీలకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బుడ్డోల్ల.శ్రీనివాస్, మేకల.రమేష్,బుగ్గన్న, కే.మల్లయ్య,రంగారాములు, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, దామోదర్ గౌడ్,వార్ల.వెంకటయ్య,జే.లక్ష్మీబాయి,జే.బుద్ధ్య నాయక్,జే.పాండ్య నాయక్, కే.రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామస్తులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ పైన హేళనగా మాట్లాడిన అమీషా క్షమాపణ చెప్పాలి...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన. ప్రపంచ జ్ఞాని మేధావి జ్ఞాన శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ రాంజీ అంబేద్కర్ సాక్షిగా యావత్తు భారతదేశ ప్రజలు అమిత్ షా చేసిన వాక్యాల పైన అత్యున్నతమైన పదవిలో ఉన్న అమీషా అంబేద్కర్ పైన వ్యంగమైన పదజాలాన్ని వాడడం చాలా దురదృష్టకరం ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజనీతజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరానితనం వివక్షపై మరియు హక్కులకై అలుపెరుగని పోరాటం చేసిన భారతరత్న అంబేద్కర్ గారిని అవమానించే ధైర్యం నీకు ఎక్కడిది అమిత్ షా వెంటనే నీ మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జెఏసి నాయకులు నల్ల శ్యామ్ మాజీ జిల్లా అధ్యక్షులు సురమల్ల సతీష్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గొర్రె జాకాబ్ మండల అధ్యక్షులు పొన్నగంటి రత్నం ప్రధాన కార్యదర్శి మాజీ అధ్యక్షులు మాదర్ రమేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భోజనపు శ్రీనివాస్ కూన రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనప వెంకటేష్ జనప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్,డిసెంబర్:** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

పది పరీక్షల టైం టేబుల్ ఇదే..

మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్
మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 26(బుధవారం) గణితం
మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్)
మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్
ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2



## కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు గురువారం వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్ ఆంజనేయులు ముదిరాజు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2001 నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 2014 వరకు కీలకపాత్ర పోషించారని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆంజనేయులు సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించినందుకు ప్రభుత్వానికి,ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డికి ముదిరాజు మహాసభ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే చైర్మన్గా ఎన్నికైన బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్ రైతులకు అండగా ఉండి మంచి పేరు తెచ్చుకుని భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులను అలంకరించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి కృష్ణ ముదిరాజ్, కే ఆంజనేయులు ముదిరాజ్, పరిగి మండల అధ్యక్షులు అనంతయ్య ముదిరాజ్ సంఘ సభ్యులు వెంకటయ్య ముదిరాజ్,బాల్రాజ్ ముదిరాజ్, లాలు ముదిరాజ్,నరేష్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి

పాతానమిట్టై,డిసెంబర్ 19: కొత్తగా పెళ్లి అయిన దంపతులు. కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హానీమూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు. బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హానీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఇంటికి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది.



## రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ డిమాండ్...!



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 29 నిర్వహించే ఫిమేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోటీ పరీక్షను రద్దు చేయాల్సిందిగా కోరారు. పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలు కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట 48 గంటల నిరవధిక దీక్ష చేపట్టారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ఎలాంటి చర్చలు జరపకుండానే పరీక్షల నిర్వహించడం పట్ల ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని కోరారు.

## ప్రతి పేదవాడి పెళ్లికి సహాయం చేస్తాం

### పటేల్ చెరువు తాండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పటేల్ చెరువు తాండ గ్రామపంచాయతీలోని కిచ్చన్న కుంట తండాకు చెందిన నేనావత్ రుక్కు బాయి హనుమంతు నాయక్ గార్ల కుమార్తె పూజ వివాహానికి పెళ్లి కానుకగా ఒక క్వింటాల్ సోనా బియ్యం 15 కేజీల వంట నూనెను మాజీ సర్పంచ్ శాంతి తులసిరామ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాలో ఉన్న ప్రతి పేదవాడికి పెళ్లికి సహాయం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిచ్చన్న కుంట మాజీ వార్డ్ మెంబర్ భామిని బాయ్, తండా పెద్దలు శివరాం, రమేష్, బలరాం నాయక్ పెంట్యా నాయక్,రవి, శంకర్ రవీందర్ నెహ్రూ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్వెర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్ సి) ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణీ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థిని, విద్యార్థులకు చలి నుండి రక్షణ కోసం, చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గురువారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ రాజశ్రీ దంపతులు స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరుతూ వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో అధిగమించి, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. మానవ హక్కుల పరిరక్షణ తమ ధ్యేయం అన్నారు. తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో తాము కూడా భాగస్థులమైఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, మహేందర్, విజయలక్ష్మి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఉన్నారు.





# ఒక్క నెలలో రూ.3,617 కోట్ల ఇళ్ల అమ్మకాలు

హైదరాబాద్‌లో అక్టోబర్ నెలలో ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు నైట్‌ఫ్రాంక్ నివేదించింది. మొత్తం 5,894 ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ నమోదైనట్లు పేర్కొంది. వాటి విలువ సమారు రూ.3,617 కోట్లు ఉంటుందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ప్రైమరీ, సెకండరీ రియల్ ఎస్టేట్ మార్కెట్లను పరిగణనలోకి తీసుకొని ఈ రిపోర్ట్ తయారు చేసినట్లు నైట్‌ఫ్రాంక్ తెలిపింది. హైదరాబాద్‌లో మొత్తం రూ.3,617 కోట్ల ఇళ్లు అ?మ్మకాలు జరిగాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 14%, ఈ ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 28% వృద్ధి కనబరిచింది. అక్టోబర్‌లో మొత్తం 5,894 యూనిట్ల ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇది ఏడాదివారీగా 2%, నెలవారీగా 20% పెరుగుదల నమోదు చేసింది. సెప్టెంబర్ 17-అక్టోబర్ 2, 2024 తర్వాత రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి. హైదరాబాద్‌లో రూ.50 లక్షల లోపు విలువ చేసే ఆస్తుల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ ఇటీవల రూ .ఒక కోటి లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన గృహాల అమ్మకాలు పెరుగుతున్నాయి. ప్రీమియం ఇళ్ల విక్రయాల వాటా అక్టోబర్ 2024లో 10% నుంచి 14%కి పెరిగింది. రూ.కోటి పైబడిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏడాది ప్రాతిపదికన 36 శాతం పెరిగాయి.

# కార్గో ఈ-త్రీవీలర్లకు రాయితీల పొడిగింపు



న్యూఢిల్లీ: కార్గో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల కొనుగోలుపై రాయితీలకు సంబంధించి పీఎం ఈ%-%డ్రైవ్ పథకం రెండవ దశను కేంద్రం ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 80,546 యూనిట్లకు రాయితీ మంజూరు చేయాలని ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. అయితే నిర్ధేశించిన లక్ష్యాన్ని గడువు కంటే ముందే నవంబర్ 7 నాటికే చేరుకుంది. దీంతో 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కావాల్సిన రెండవ దశను ముందుగానే ప్రారంభించాల్సి వచ్చింది. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఎల్5 విభాగంలో 1,24,846 యూనిట్ల ఎలక్ట్రిక్ కార్గో త్రిచక్ర వాహనాలకు రాయితీ ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నవంబర్ 26న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2024 నవంబర్ 8 నుంచి 2026 మార్చి 31 మధ్య మొత్తం 1,24,846 యూనిట్ల ఎలక్ట్రిక్ కార్గో త్రీ%-%వీలర్లకు కిలోవాట్ అవర్‌కు రూ.2,500 సబ్సిడీ ఉంటుంది. రాయితీ కింద గరిష్టంగా ఒక్కో వాహనానికి రూ.25,000 అందిస్తారు. గతంలో ఈ మొత్తం కిలోవాట్ అవర్‌కు రూ.5,000 సబ్సిడీ ఇచ్చేవారు. గరిష్టంగా రూ.50,000 ఉండేది. పీఎం ఈ%-%డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది.



# ఫైబర్ టెక్‌లో లక్ష కొలువులు..

## 2029 నాటికి 76 బిలియన్ డాలర్లకు టెలికం మార్కెట్

## వచ్చే అయిదేళ్లపై టీమ్‌లీజ్ అంచనాలు

ముంబై: బ్రాడ్‌బ్యాండ్, 5జీ నెట్‌వర్క్ సహా డిజిటల్ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వచ్చే అయిదేళ్లలో ఫైబర్ టెక్నాలజీ విభాగంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ఫైబర్ ఇన్‌స్టాలేషన్, మెయింటెనెన్స్, రిపేర్ సెగ్మెంట్లలో కొత్తగా లక్ష ఉద్యోగాలు రానున్నాయి. టీమ్‌లీజ్ సర్వీసెస్ చీఫ్ స్ట్రాటెజీ ఆఫీసర్ పి. సుబ్బురత్నం ఈ విషయాలు వెల్లడించారు. 2024లో దేశీయంగా టెలికం మార్కెట్ 48.61 బిలియన్ డాలర్లుగా ఉండగా ఏటా 9.40 శాతం వార్షిక వృద్ధి రేటుతో 2029 నాటికి 76.16 బిలియన్ డాలర్లకు చేరే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. 2023 నాటికి దేశవ్యాప్తంగా 7 లక్షల కిలోమీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయడం పూర్తయిందని, డిజిటల్ మౌలిక సదుపాయాలు విస్తరించడానికి ఇది గణనీయంగా ఉపయోగపడిందని వివరించారు. అసాధారణమైన స్పీడ్, తక్కువ లేటెన్సీ, మరింత మెరుగైన కనెక్టివిటీని అందిస్తూ 2030 నాటికి 5జీ టెక్నాలజీ మరింతగా విస్తరించనుందని సుబ్బురత్నం చెప్పారు. 'ప్రభుత్వం, టెలికం సంస్థలు ఫైబర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణపై దృష్టి పెడుతుండటంతో ఫైబర్ టెక్నీషియన్లకు డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో కొత్తగా సుమారు లక్ష ఉద్యోగావకాశాలు రానున్నాయి' అని సుబ్బురత్నం చెప్పారు. ప్రస్తుతం దేశీయంగా ఫైబర్ టెక్నీషియన్ల సంఖ్య సుమారు 5 లక్షల పైగా ఉన్నట్లు అంచనా. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టి పెట్టే టెలికం, ఐటీ, నిర్మాణ, తయారీ తదితర రంగాల్లో ఫైబర్ సాంకేతిక నిపుణుల అవసరం ఉంటుంది. ఫైబర్ ఇంజనీర్లు, ఫైబర్ టెర్మినేషన్ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్లు, ఇన్‌స్టాలేషన్.. రిపేరు, ఫాల్ట్ రిజల్యూషన్ టీమ్, ఫైబర్ సెల్‌సైట్ ఇంజనీర్లు, ఫీల్డ్ టెక్నీషియన్లు మొదలైన వర్గాలకు డిమాండ్ నెలకొనవచ్చని సుబ్బురత్నం చెప్పారు. అయితే, అట్రిషన్ రేటు అధిక స్థాయిలో వార్షికంగా 35%-%40%గా ఉంటోందన్నారు. సుదీర్ఘ పనిగంటలు, వేతనాల పెంపు చాలా తక్కువగా ఉండటం, ఉద్యోగులను ఇతర సంస్థలను ఎగరేసుకు పోతుండటం తదితర అంశాలు కారణమని వివరించారు.

# ప్రభుత్వ నిర్ణయం.. వొడాఫోన్ ఐడియాకు భారీగా ఊరట

న్యూఢిల్లీ: గత స్పెక్ట్రం కొనుగోళ్లకు సంబంధించి బ్యాంక్ గ్యారంటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించడం వల్ల టెల్కోలపై గణనీయంగా ఆర్థిక భారం తగ్గుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ సీవోఏఐ తెలిపింది. దీనితో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు, టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేసుకోవడానికి నిధుల లభ్యత మెరుగుపడుతుందని పేర్కొంది. 2022కి ముందు నిర్వహించిన వేలంలో కొనుగోలు చేసిన స్పెక్ట్రంనకు సంబంధించి టెలికం సంస్థలు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలన్న నిబంధన నుంచి మినహాయింపునిచ్చే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. దీనితో ప్రధానంగా వొడాఫోన్ ఐడియాకు భారీగా ఊరట లభించనుంది. వొడాఫోన్ ఐడియా రూ. 24,747 కోట్ల బ్యాంకు గ్యారంటీ సమర్పించాల్సి ఉండగా, దానికి గడువు కూడా ముగిసిపోయింది. అటు భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోకి కూడా ఊరట లభిస్తుంది.

# భారత్‌లో ప్లాంట్లు పెట్టండి

## ఫ్రాన్స్ ఏవియేషన్ సంస్థలకు కేంద్ర మంత్రి గోయల్ ఆహ్వానం





న్యూఢిల్లీ: భారత్‌లో తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని ఫ్రాన్స్ ఏవియేషన్ సంస్థలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియుష్ గోయల్ కోరారు. విమానాశ్రయాలు, అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయదల్చుకునే సంస్థలకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ మార్కెట్ల కోసం ఉత్పత్తులను తయారు చేసేలా రక్షణ రంగంలో భారత్, ఫ్రాన్స్ కంపెనీలు కలిసి పని చేయొచ్చని మంత్రి తెలిపారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తదితర విభాగాల్లో భారత సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవచ్చని గోయల్ వివరించారు. ఫ్రెంచ్ ఫారిన్ ట్రేడ్ అడ్వైజర్లకు సంబంధించిన ఆసియా%-%పసిఫిక్ ఫోరంలో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశీ విమానయాన సంస్థలు 1,500 పైచిలుకు విమానాలకు ఆర్డర్లివ్వగా అందులో సింహభాగం వాటా ఫ్రాన్స్ కంపెనీ ఎయిర్‌బస్‌కి లభించాయి. భారత్‌లో సుమారు 750 ఫ్రెంచ్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తుండగా, 75 భారతీయ కంపెనీలు ఫ్రాన్స్‌లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇరు దేశాల మధఅయ 2023%-%24లో 15 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం నమోదైంది. భారత్ ఎగుమతులు 7 బిలియన్ డాలర్లుగా ఉండగా, దిగుమతులు 8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# పిల్లల కంటెంట్‌లో అసభ్య యాడ్స్..

## లోకల్‌సర్కిల్స్ సర్వేలో మెజారిటీ తల్లిదండ్రులు వెల్లడి

## నిబంధనలు ఉల్లంఘిస్తే భారీగా జరిమానా విధించాలని అభిప్రాయం



న్యూఢిల్లీ: పిల్లలు సహా అన్ని వర్గాలకు అనువైనదిగా మార్క్ చేసిన కంటెంట్‌లో తరచుగా అసభ్య ప్రకటనలు వస్తున్నాయని ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం లోకల్‌సర్కిల్స్ సర్వే నివేదికలో వెల్లడైంది. సర్వేలో పాల్గొన్న వారిలో 60 శాతం మంది తల్లిదండ్రులు ఈ విషయం తెలిపారు. గత మూడేళ్లుగా గ్యాంబ్లింగ్/గేమింగ్, లోదుస్తులు, సెక్సువల్ వెల్‌నెస్‌కి సంబంధించిన ప్రకటనలు ఎక్కువగా కనిపిస్తున్నట్లు వివరించారు. పిల్లలకు అనువైనదిగా పేర్కొన్న కంటెంట్‌లో గ్యాంబ్లింగ్/గేమింగ్ (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) సంబంధ ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయని 41 శాతం మంది తెలిపారు. లోదుస్తుల ప్రకటనలు తరచుగా ఉంటున్నాయని 35 శాతం మంది, సెక్సువల్ వెల్‌నెస్ యాడ్స్ ఉంటున్నాయని 29 శాతం మంది, మద్యం .. పొగాకు సంబంధ ప్రకటనలు ఉంటున్నాయని 24 శాతం మంది పేర్కొన్నారు. వయస్సుకు తగని ప్రకటనలు ప్రసారం చేస్తే నిబంధనల ఉల్లంఘనకు గాను ప్రభుత్వం భారీగా జరిమానాలు విధించాలని 88 శాతం మంది పేరెంట్స్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో చాలా మంది పిల్లలు తమ తల్లిదండ్రుల డివైజ్‌నే ఉపయోగిస్తారు కాబట్టి .. డివైజ్ ఓనర్ ప్రొఫైల్‌ను బట్టి కాకుండా లైవ్‌లో ప్రసారమవుతున్న కంటెంట్ ప్రకారం ప్రకటనలు ఉండేలా ఆయా ప్లాట్‌ఫాంలు, ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని లోకల్‌సర్కిల్స్ వ్యవస్థాపకుడు సచిన్ తపారియా తెలిపారు. 10,698 మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. వివిధ ప్రశ్నలకు దేశవ్యాప్తంగా 305 జిల్లాల నుంచి 30,000 పైచిలుకు సమాధానాలు వచ్చాయి.

# హెచ్‌సీఎల్ నుంచి డేటా ట్రస్ట్ షీల్డ్

న్యూఢిల్లీ: ఐటీ రంగ సంస్థ హెచ్‌సీఎల్‌టెక్ తాజాగా యూఎస్‌కు చెందిన చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ సహకారంతో డేటా ట్రస్ట్ షీల్డ్ పేరుతో ఎంటర్‌ప్రైస్ డేటా సెక్యూరిటీ సర్వీసులను ప్రారంభించింది. క్లౌడ్ వ్యవస్థలో సున్నిత సమాచార రక్షణను ఇది మెరుగుపరుస్తుందని కంపెనీ తెలిపింది. ఇంటెల్ ట్రస్ట్ డొమైన్ ఎక్స్‌టెన్షన్స్ (ఇంటెల్ టీడీఎక్స్), ఇంటెల్ ట్రస్ట్ అథారిటీ వంటి విశ్వసనీయ సాధనాలను ఉపయోగించడం ద్వారా క్లౌడ్ కార్యకలాపాల సమయంలో సున్నిత సమాచారాన్ని భద్రపరచడానికి డేటా ట్రస్ట్ షీల్డ్ రూపొందించినట్టు వివరించింది. ఈ సొల్యూషన్ గూగుల్ క్లౌడ్‌లో పరీక్షించామని, భవిష్యత్తులో ఇతర భారీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లతో అనుసంధానిస్తామని కంపెనీ తెలిపింది.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## అమెరికా వీసా దరఖాస్తుల్లో నిరీక్షణకు తెర

### నిబంధనలు సులభతరం చేసిన అమెరికా

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు అగ్రరాజ్యం మరో శుభవార్త చెప్పింది. వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం నెలల తరబడి నిరీక్షించే పరిస్థితిని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం షెడ్యూలింగ్, రీషెడ్యూలింగ్‌లో కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. ఇకపై ఎలాంటి అదనపు ఫీజు లేకుండా ఒకసారి అపాయింట్‌మెంట్‌ను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించనుంది. జనవరి 1, 2025 అంటే నూతన సంవత్సరం నుంచి ఈ కొత్త రూల్స్‌ను అమలు చేయనున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడించింది. 'ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లు కల్పించాలి. వెయిటింగ్ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నిబంధనల్లో కొన్ని మార్పులు చేస్తున్నాం. జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు మీకు నచ్చిన లొకేషన్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కు తొలి షెడ్యూల్‌చేసుకోవచ్చు. ఒకవేళ ఏ కారణం చేతనైనా మీరు రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తే.. ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి షెడ్యూల్‌ను మార్చుకోవచ్చు. ఆ తర్వాత ఒకవేళ మీరు అపాయింట్‌మెంట్‌ను మిస్ అయినా.. లేదా రెండోసారి రీషెడ్యూల్ చేసుకోవాలనుకున్నా.. కొత్త అపాయింట్‌మెంట్ కింద బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దానికి మీరు మళ్లీ అప్లికేషన్ రుసుము చెల్లించాలి' అని ఎంబసీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అపాయింట్‌మెంట్ ప్రక్రియను సులభతరం, వేగవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు దౌత్యకార్యాలయం తెలిపింది. దరఖాస్తుదారులు షెడ్యూల్ చేసుకున్న సమయంలో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించింది. గత కొంతకాలంగా భారతీయులు అమెరికా వీసా అపాయింట్‌మెంట్ల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే.

## సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లు

### విచారణ ఫిబ్రవరికి వాయిదా



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైకాపా నేత సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులోవిచారణ జరిగింది. మొత్తం 4 పిటిషన్లపై వాదనలు సాగాయి. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల నేపథ్యంలో భార్గవ్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. దీంతో వాటిని క్వాష్ చేయాలని ఆయన పిటిషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. బీఎన్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది. వర్రా రవీందర్ రెడ్డితో భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టించారనే ఆరోపణలున్నాయి. దీంతో భార్గవ్‌రెడ్డిపై పలుచోట్ల కేసులు నమోదయ్యాయి.

## అఫ్ఘాన్‌లో ఘోరరోడ్డు ప్రమాదాలు

### రెండు ప్రమాదాల్లో 50మంది మృతి

**కాబుల్,(క్రైమ్ మిర్రర్):** అఫ్ఘానిస్థాన్‌లోరెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ప్రమాదాల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. 70 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్నేయ అఫ్గానిస్థాన్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగాయి. బుధవారం సాయంత్రం కాబుల్- కాందహార్‌లను కలిపే హైవేపై ఓ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. మరోవైపు.. అదే రహదారి దక్షిణ భాగంలో బస్సు, ట్రక్కు ఢీకొన్నాయి. ఈ రెండు ఘటనల్లో దాదాపు 50 మంది మృతి చెందారు. 76 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉండడం బాధాకరం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఘాజ్నీ ప్రావిన్స్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఘాజ్నీ ప్రావిన్స్ గవర్నర్ ప్రతినిధి హాఫీజ్ ఒమర్ తాజాగా వెల్లడించారు.

## అమిత్‌షాకు మంత్రిగా కొనసాగే హక్కు లేదు: సిపిఎం

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. భారత రాజ్యాంగం రూపశిల్పి అయిన డాక్టర్ అంబేద్కర్ గురించి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. దీనితో ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని మండిపడ్డారు. అమిత్ షాకు హోంమంత్రిగా కొనసాగే హక్కు లేదని సిపిఐ(యం) భావిస్తున్నదని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు, లౌకిక, సామాజిక వాదులు సంఘాలు నిరసనలు తెలియజేయాలని కోరారు.

## వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

### సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయిందన్నారు. 'ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరించుకుంటాం. 'వ్యూహం' సినిమాను ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు 18 లక్షల వ్యూస్ వస్తే రూ.2లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.2.10 కోట్లు ఇచ్చారు' అని జీవీ రెడ్డి వివరించారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

### కష్టపడితేనే విజయం సొంతం

### విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు

### కుప్పం పర్యటనలో విద్యార్థులతో భువనేశ్వరి



**కుప్పం,(క్రైమ్ మిర్రర్):** యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు

సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు. విద్యార్థులను చూస్తుంటే తనకు కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. 'నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటున్న సమయంలో 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. 'వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి' అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడిపడి ఉంటుందన్నారు. 'కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి' అని వెల్లడించారు.'ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపా÷-టంగ్÷న్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు' అని తెలిపారు. 'మా నాన్న నందమూరి తారకరామారావు పాలు అమ్మి వారి తల్లిదండ్రులకు హెల్ప్ చేసేవారు. అలానే చదువుకున్నారు. చంద్రబాబు కూడా కిలోమీటర్లు నడిచి, స్ట్రీట్ లైట్స్ కింద చదివేవారు. నా కొడుకు లోకేష్‌కు చెప్పాను, ఏదీ ఫ్రీగా రాదు అని. మొదట తల్లిదండ్రులు, గురువులు గౌరవించాలి. మిమ్మల్ని మోటివేట్ చేయాలని వచ్చాను. రాజకీయంగా కాదు. లోకేష్‌కు ఏది చెప్పానో అదే మీకు చెప్పాలని వచ్చాను. ఒక తల్లిగా వచ్చాను' విద్యార్థులను ఉద్దేశించి

భువనేశ్వరి పేర్కొన్నారు. నా కుమారుడు లోకేశ్‌కి అదే చెప్పేదాన్ని అని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారని.. ప్రజలకు సేవ చేయాలని ఆయన తపిస్తారని భువనేశ్వరి అన్నారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని చెప్పారు. 'పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం. ఆయన్ను సొంత బిడ్డగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేం తీర్చుకోలేం. రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను' అని భువనేశ్వరి అన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం శివపురం వద్ద సొంత ఇంటి నిర్మాణాన్ని భువనేశ్వరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, పెద్ద ఎత్తున తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు.పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.



## సహజీవనం తప్పుడు విధానం : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## చట్టాల పరిరక్షణకే సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** చట్టాలు ఉన్నది చెట్లను కాపాడటానికే కానీ, వాటిని నరికివేయడానికి కాదని సుప్రీంకోర్టు బుధవారం చెప్పింది. అనధికారిక చెట్ల నరికివేత, ఢిల్లీ చెట్ల పరిరక్షణ చట్టం, ఇతర చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. పర్యావరణవేత్త ఎంసీ మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నేపథ్యంలో ఈ విచారణ జరిగింది. చెట్ల సంఖ్యను లెక్కగట్టి, వాటిని పరిరక్షించేందుకు చేపట్టవలసిన చర్యలపై దృష్టి సారిస్తామని ధర్మాసనం తెలిపింది. విచక్షణ లేకుండా చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తామని చెప్పింది. దీనికోసం ఓ నిబంధనావళిని రూపొందిస్తామని తెలిపింది. తదుపరి విచారణ నేడు కొనసాగుతుంది.

## భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు

### ఐదుగురు టెర్రరిస్టులు హతం



**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ క్రమంలో ముష్కరులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారని ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. టెర్రరిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడినట్లు తెలిపింది. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని పేర్కొంది. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. కాగా, ఈ నెల ఆరంభంలో శ్రీనగర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది చనిపోయాడు. అతడు గగన్‌గిర్, గందేర్బల్ ప్రాంతాల్లో సాధారణ పౌరులను హత్యలతోపాటు పలు ఉగ్ర దాడుల్లో పాల్గొన్నాడని అధికారులు వెల్లడించారు.



## ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తారక్.. నవంబర్‌లో యాక్షన్ షురూ

'దేవర' విజయంతో మంచి జోష్‌మీద ఉన్నారు తారక్. ఈ ఊపులోనే బాలీవుడ్ 'వార్ 2'ను కూడా చకచకా కానిచ్చేస్తున్నారు. ఈ సినిమాలో ఆయన నెగిటివ్ షేడ్స్ ఉన్న స్పైగా కనిపించనున్నట్టు బీటౌన్ సమాచారం. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ సినిమాను పట్టాలెక్కించనున్నారు తారక్. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో గప్‌చుప్‌గా ఈ సినిమా పూజాకార్యక్రమాలు జరిగాయి. లిమిటెడ్ పీపుల్ మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం నవంబర్ చివర్లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్టు తెలుస్తున్నది. అందుకు తగ్గ ఏర్పాట్లలో ప్రశాంత్‌నీల్ బిజీగా ఉన్నారట. కానీ తారక్ మాత్రం సంక్రాంతి తర్వాత ఈ షూటింగ్‌లో పాల్గొంటారని సమాచారం. 'వార్ 2'ని ముగించి, ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన లుక్‌లోకి మారడానికి ఈ మధ్య సమయాన్ని కేటాయించనున్నారు ఎన్టీఆర్. 2026 జనవరి 9న, సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రశాంత్‌నీల్ ఇప్పటికే ప్రకటించారు.

## నా పేరు వెనుక చాలా కథ ఉందంటున్న మమిత



'ప్రేమలు' సినిమాతో యువతరం అంతా మమిత ప్రేమలో పడిపోయారు. ఇన్‌స్టాలో ఆమె రీల్స్‌కి ఉన్న ఫాలోయింగ్ మామూలుగా లేదు. సోషల్ మీడియా సంచలనంగా మారింది మమిత. ప్రస్తుతం మలయాళంతోపాటు తమిళంలో కూడా సినిమాలు చేస్తున్నది మమిత. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తన పేరుకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'నిజానికి నా పేరు నమిత. మమిత కాదు. నేను పుట్టినప్పుడు హాస్పిటల్ సిబ్బంది బర్త్ సర్టిఫికెట్‌లో నా పేరును మమితగా నమోదు చేశారు. నేను స్కూల్‌లో చేరేటప్పుడు ఈ పొరపాటు వెలుగుచూసింది. ఇంట్లో అందరూ షాక్. ఇక చేసేది లేక మమితగానే స్కూల్లో జాయిన్ అయ్యాను. మమిత అంటే మిఠాయి అని అర్థం.' అంటూ చెప్పుకొచ్చింది మమిత. ఇంకా చెబుతూ 'ప్రేమలు' నా తొలి సినిమా అని అందరూ అనుకుంటున్నారు. నిజానికి అది నా పదహారో సినిమా. మలయాళంలో ఇప్పటికే చాలా సినిమాలు చేశాను.' అని అందంగా నవ్వేసింది మమిత.



## హనుమాన్ పాత్రధారి రిషబ్‌శెట్టి

ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన 'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో హనుమాన్ పాత్రను ఓ అగ్ర హీరో పోషిస్తారని దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇదివరకే వెల్లడించారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరింతగా అంచనాలు పెరిగాయి. హనుమాన్ పాత్రను పోషించే అవకాశం 'కాంతార' ఫేమ్ రిషబ్‌శెట్టిని వరించింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమాన్ పాత్రలో రిషబ్‌శెట్టి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆయన రాముడి విగ్రహాన్ని భక్తిపూర్వకంగా పట్టుకొని కనిపిస్తున్నారు. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి అనే అంశం చుట్టూ సీక్వెల్ కథ నడుస్తుందని చెబుతున్నారు. 'హనుమాన్' చిత్రంలో హనుమంతు అనే పాత్రలో కనిపించిన హీరో తేజ సజ్జా..సీక్వెల్‌లోనూ అదే పాత్రను పోషిస్తున్నారు. 'ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. 'జై హనుమాన్' భక్తి, విధేయతలతో కూడిన ఎపిక్ చిత్రమని, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతినందిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.

## వేసవిలో 'మాస్ జాతర'

రవితేజ 75వ చిత్రానికి 'మాస్ జాతర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. మే 9న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో జాతర సందడి నడుమ తుపాకీ పట్టుకొని నడిచి వస్తున్నారు రవితేజ. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని, వినోదానికి పెద్దపీట వేశామని దర్శకుడు తెలిపారు. అభిమానులకు విందుభోజనంగా ఈ సినిమా ఉంటుందని, రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు.



## నిర్మాతగా రెండో చిత్రం

అగ్ర కథానాయిక సమంత ట్రాలాల పేరుతో ప్రొడక్షన్ హౌజ్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. 'మా ఇంటి బంగారం' పేరుతో తొలి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే మరో సినిమాను మొదలుపెట్టింది. 'సినిమాబండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటించనుంది. పూర్తి వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇప్పటికే రెండు వారాల పాటు షూటింగ్ జరిగిందని, తదుపరి షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. సమంత ప్రధాన పాత్రలో నటించిన 'సిటాడెల్-హనీ బన్నీ' సిరీస్ నవంబర్ 7నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతున్నది

## రెండు రోజుల షూట్ తర్వాత.. తల్లిదండ్రుల ముందే అలా: విద్యా బాలన్



బాలీవుడ్ భామ విద్యా బాలన్ తాజాగా భూల్ భూలయ్యా-3 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో విద్యా బాలన్ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన బాలీవుడ్ నటి కోలీవుడ్‌లో తనకెదురైన చేదు అనుభవాన్ని గుర్తు చేసుకుంది. ఆ సంఘటనతో దాదాపు ఆరు నెలల పాటు అద్దంలో కూడా తన మొహాన్ని చూసుకోలేదని చెప్పింది. ఓ నిర్మాత తన నటన, డ్యాన్స్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన విషయాన్ని వెల్లడించింది. అంతేకాకుండా తనకు చెప్పకుండానే సినిమా నుంచి తొలగించాడని పేర్కొంది. విద్యా బాలన్ మాట్లాడుతూ.. 'నేను ఒక తమిళ చిత్రంలో చేశా. ఆ సినిమాలో రెండు రోజులు షూట్ పూర్తి చేశా. కానీ ఏమైందో తెలియదు.. నా ప్లేస్‌ను మరొకరితో భర్తీ చేశారు. ఈ విషయంపై చెన్నైలో నిర్మాతతో మాట్లాడేందుకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లా. అతను సినిమాలోని కొన్ని క్లిప్‌లను మాకు చూపించి అవమానకరంగా మాట్లాడారు. మీ కూతురు ఏ యాంగిల్‌లో చూసినా హీరోయిన్‌గా కనిపిస్తోందా? అంటూ అవమానించాడు. తనకు నటించడం, డ్యాన్స్ చేయడం రాదని మొహంపైనే చెప్పాడని' ఆ చేదు ఘటనను గుర్తు చేసుకుంది.ఆయన మాటలతో చాలా బాధపడ్డానని విద్యాబాలన్ తెలిపింది. దాదాపు ఆరు నెలలు నా మొహం అద్దంలో కూడా చూసుకోలేదని వెల్లడించింది. ఆ సంఘటన నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేనని పేర్కొంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.